


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :94 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం 27 జనవరి 2026



- రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

6

## గణతంత్ర దినోత్సవ పరేడ్

# జాతీయ గర్వానికి నిదర్శనం

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు.దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు.



6

## 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నాం

**భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్**
**అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్**

చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు ప్రభుత్వ ప్రతిష్ఠను చాటేలా సాగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, కర్నూల్ ఏపీఎస్పీ రెండో బెటాలియన్ సహా వివిధ భద్రతా దళాలు గవర్నర్‌కు గౌరవ వందనం అందించాయి

## కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దాం

కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య



6

## అమరావతిలో వేడుకలు అభినందనీయం

**రాజ్యాంగస్ఫూర్తితో ఎపిలో అభివృద్ధి**
**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



అమరావతి,జనవరి26

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

# డేటా ఆధారిత . పాలనే లక్ష్యం..

## ఆర్టీజీఎస్‌పై సీఎం సమీక్ష

- .పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి: సీఎం చంద్రబాబు
- 2026ను 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని పిలుపు
- ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ వినియోగం పెంచాలని సీఎం ఆదేశం
- 'మన మిత్ర' ద్వారా ఇప్పటివరకు 1.43 కోట్ల మందికి సేవలు



పాలనలో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించి, క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. డేటా ఆధారిత పాలనపై మరింత దృష్టి సారిస్తామని, 2026వ సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... సామర్థ్యం లేని ఉద్యోగులకు సరైన శిక్షణ ఇచ్చి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఎదురయ్యే అనేక సమస్యలను టెక్నాలజీతో సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) ఏఐ ద్వారా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.'మన మిత్ర' - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 రకాల ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై కూడా సీఎం సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసంతృప్తి ఉంది

: కోదండరాం సంచలన వ్యాఖ్యలు



6

# రిపబ్లిక్ ఫలితాలు అందే వరకు పోరాడాలి

## ఏ ఐ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమ సుందర్

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఆర్థిక, రాజకీయ, సామాజిక ఆదర్శాలతో రూపొందిన రిపబ్లిక్ ఫలితాలను శ్రమ జీవులందరికీ దక్కేవరకూ పోరాడాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ పిలుపు ఇచ్చారు. ప్రజా రిపబ్లిక్ ను సాధించేందుకు శ్రామికవర్గం ముందుకు రావాలని కోరారు.

ఏరియా తాపీ, వడ్రంగి, సెంటరింగ్ , రాడ్ బెండింగ్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఏరియా భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షతన సిపాయిపేట లోని భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ సోమసుందర్ మాట్లాడుతూ సంపద సృష్టిస్తున్న శ్రామికులే జీఎస్టీ రూపంలో 64 శాతం పన్నులు చెల్లిస్తున్నారని , వారు చేస్తున్న శ్రమకు, చెల్లించే పన్నులకు తగిన వాటా శ్రామికులకు తిరిగి దక్కడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ పన్నును మూడు శాతం పెంచితే ప్రభుత్వానికి తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని, ఆ సొమ్ముతో ఒక జాతీయ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అసంఘటిత రంగ శ్రామికులకు ప్రతి ఏటా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిములకు సొమ్ము వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. వెల్ఫేర్ బోర్డు సమస్యపై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు .

యూనియన్ నాయకులు పాలూరి లక్ష్మణరావు గౌరవాధ్యక్షులు. బోడపాటి నాగేశ్వరరావు ,అధ్యక్షులు. దువ్వా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్. పడాల శ్రీనివాసు , ఆర్గనైజింగ్ కార్యదర్శి. పోలిరాతి ఆదినారాయణ , కోశాధికారి. కోడే సాయి బాలాజీ మాట్లాడారు.సీనియర్ నాయకులు పంతం రామకృష్ణ, మాదు శ్రీను, మెండెం జేమ్స్ , అంకం భాస్కరరావు, రౌతు శ్రీనివాస్, కామిరెడ్డి సత్యనారాయణ ,



మలిశెట్టి చంటి , శెట్టి సింహాచలం, పోలిశెట్టి సుబ్బారావు, షేక్ బాషా, తాడేపల్లి రాజు, కర్రి గోవిందు, యర్రా వెంకటేశ్వరరావు, పిల్లంగోళ్ల కృష్ణ, పర్నా సతీష్, పల్లా బాల బాలాజీ, మెరుగు నాగార్జున , మల్లూరి నాగబాబు. రెడ్డి శ్రీనివాస్, గాది తాత ముని,రామిశెట్టి నాగు,అచ్యుత దుర్గాప్రసాద్, చెన్నంశెట్టి భవాని, రెడ్డి మురళీకృష్ణ సర్వసిద్ధి సూరిబాబు, కల్లూరు బాలాజీ . బాయిశెట్టి మాధవ,.ఆకుల జగదీష్, రాజనాల తాతాజీ, కడకట్ల మారియ. నీలం కొండయ్య, తోట మస్తాన్, వానపల్లి కొండయ్య పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ



ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను పార్టీ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ చేశారు. ఎందరో మహనీయుల శాఖలపై దేంగా సిద్ధించిన స్వాతంత్ర ఫలాలను అట్టడుగు ప్రజలకు సైతం అందేలా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని పలువురు బిజెపి నేతలు పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం రాజ్యాంగ నిర్మాణ కోసం శ్రమించిన నేతలకు నివాళు లర్పించారు. ప్రపంచ దేశాల సరసన అగ్రహారం భారతదేశాన్ని నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా జోనల్ ఇన్చార్జి అయినం బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పార్టీ జిల్లా ఇన్చార్జి నరిశె సోమేశ్వరరావు, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఇమ్మంది బెనర్జీ, పార్టీ పట్టణ కార్యదర్శి చిట్యాల రాంబాబు, కావ్య రెడ్డి, కార్యదర్శులు కసిరెడ్డి నాగదుర్గ, ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధరరావు, తుమరాడ చిన్న, పోతిరెడ్డి రాజారావు, రొక్కాల నాగు బుజ్జి, మారిశెట్టి నరసింహా మూర్తి, సన్నిధి లక్ష్మీ దుర్గ, పిన్నింటి రామకృష్ణ, సిరిగినీడి పాండురంగారావు, రూరల్ మండల నాయకులు రెడ్డి సత్యనారాయణ, పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి పాల్గొన్నారు.

ఏపీ ఎస్ ఎస్ ఆర్ పాఠశాలలో:

తాడేపల్లిగూడెం పట్టణంలోని ఇందిరానగర్ లో చర్చ్




ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆరో వార్డు జనసేన పార్టీ ఇన్చార్జి యర్రా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పై బోయిన వైదేహి, పాఠశాల చీఫ్ అడ్వైజర్ సదాశివరావు, ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి పాల్గొన్నారు

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

## -మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







అక్షర విజేత మెంటాడ:

మెంటాడ మండల తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ అరుణ్ కుమారి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జ్ఞాపకార్థం ప్రతిఏట జనవరి 26న త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తారు అని మన హక్కులు మన బాధ్యత ను సాధించుకునె రోజు అని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి, సుదర్శన్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. మన భారత రాజ్యాంగం గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ



కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఆయా అధికారులు మూడు రంగుల జెండాను ఎగరవేసి 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, డిప్యూటీ డిఇఓ మోహనరావు, ఎంఈఓ వర్మ, గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు, గ్రామ సెక్రెటరీ కృష్ణ, ఏవో గోకుల కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డి రాజగోపాల్, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక

అక్షర విజేత జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,దేశాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకం మన భారత రాజ్యాంగమని అన్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, న్యాయం విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. గ్రామ స్థాయి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బండారు అనిల్ కుమార్, గుడపాటి అరుణ్ కుమార్, తోట బాలు, చామన శేఖర్, నారగాని నరేంద్రతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశిష్టమైనది భారత రాజ్యాంగం

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ దేశ పరిపాలన స్వయంగా సాగేలా రూపొందించిన భారత రాజ్యాంగం ఎంతో



విశిష్టమైనదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డీ రఘురామ నాయుడు పేర్కొన్నారు. 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన జండా ఎగురవేసి మహాత్మా గాంధీజీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడు గర్వించదగ్గ రోజు గణతంత్ర దినోత్సవం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఎంతో క్రియాశలతో పరిశోధన చేసి లికిత పూర్వక రాజ్యాంగాన్ని రచించారని ఆయన గుత్తి చేశారు. కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, మాకరాజు సతీష్, కాకర్ల శ్రీనివాస్, కలిసెట్టి తాతారావు, పట్నాల రాంపండు, గంగాధర్, తానేటి అజయ్ విద్యార్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెంబర్ 1 పాఠశాల, నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అక్షర విజేత. బాదంపూడి.



బాదంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ 1 నందు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ పై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంకట వెంకట పద్మలీల గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటరావు, యామల ప్రవీణ్ కుమార్, శ్రీ గూడపాటి బూరీయ్య , పాఠశాల ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు, ఎస్. శ్రీనివాస్, ఆర్. లీలా కుమారి, ఎం. అరుణకుమారి, ఎస్. ఎం. సి సభ్యులు, అంగన్వాడి సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతయుత పౌరులుగా ఎదగాలి

## శశి కళాశాల చైర్మన్ నరేంద్ర కృష్ణ

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: విద్యార్థులు దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా బాధ్యత పౌరులుగా ఎదగాలని శశి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ కోరారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఆయన జాతీయ జెండా ఎగురవేసి మహనీయులకు నివాళులర్పించారు. ఈసాపగా ఎన్ సి సి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన పరేడ్ అందర్నీ ఆకట్టుకుంది. క్రమశిక్షణ దేశభక్తి ప్రత్యేకగా నిలిచిన ఈ ప్రదర్శన వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఎన్ సి సి క్యాడెట్లకు ర్యాంకింగ్ సర్టిఫికెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో బీన్స్ స్టూడెంట్స్ డాక్టర్ సుబ్రమణ్యం, కార్యక్రమ సమన్వయకర్తలు కుంకుటేశ్వరరావు, ఉదయరాజు, సత్యనారాయణ, ఎన్సిసి కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఆఫీసర్ సయ్యద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సల్మాన్ భాషా పాల్గొన్నారు.



# తాటియకులాగూడెం స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుక

**-గద్దమణుగూ రవి కుమార్ చేతులమీదుగా జెండా ఆవిష్కరణ**

**-రవికుమార్ తల్లిదండ్రుల పేరుమీదస్కూల్ కి మరో 8 సెంట్లు భూమి బహుకరణ**



అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం లో స్కూల్ లో జెండా పండుగ లో పిల్లలు తో స్కూల్ స్థలదాత గద్దమనుగు రవికుమార్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులతో కలసి గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారుఅలాగే స్కూల్ ఆవరణం లో ఉన్న మహనీయుల విగ్రహాలకు పెద్దలచే పూలమాలలు వేయించడం జరిగింది.స్కూల్ ఆవరణం సరిపోవటం లేదని ఉపాధ్యయులు గ్రామ పెద్దలు అడగగా మరో 8 సెంట్లు భూమిని 77వ గణతంత్ర దినోత్సవ వేడుక సందర్బంగా గద్దమణుగూ రవికుమార్ తల్లిదండ్రుల పేరుమీదుగా బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వనమా రాంబాబు, రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, జాల ముతయ్య,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# జీలుగుమిల్లి బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**-అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దార మోనోజ్ ఆధ్వర్యంలో -గణతంత్ర దినోత్సవం సందర్భంగా యూత్ కి హెల్మెట్లు పంపిణీ**

అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటారు.తదనంతరం అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దారా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో యువతకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.
జీలుగుమిల్లి తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన చేతుల మీదుగా యువతకు హెల్మెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని
ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణాలు చేయాలని యువతను కోరారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్,
గ్రామ సర్పంచ్ చిర్రి జగదాంబ, కొప్పుల సత్యనారాయణ,
గద్దం జనార్ధన్, రాజేష్, అంజి, రాఘవులు,



సిహెచ్ శ్రీను, బూరుగు ప్రేమ్ కుమార్, రవితేజ, కుమ్మరి నాగేంద్ర , వాసు, అవినాష్, సోనీ, బొంతు రామకృష్ణ, మేండం భాస్కర్, మర్రి జాన్ మోజెష్, బొంతు వెంకటేశ్వరరావు, కోరం వెంకటేశ్వరరావు మాస్టారు, పుల్లారావు, నరసింహ,అంబేద్కర్ యూత్ సభ్యులు, స్కూల్ పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంత్రాలయం జడ్పీహెచ్ హైస్కూల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం, జనవరి 26:
మంత్రాలయం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానా) ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎవీ) హెచ్. ఎం. విటోబర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల హెచ్.ఎం. విటోబర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, త్రివర్ణ పాతాకానికి వందనం సమర్పించారు.హెచ్.ఎం. ఈ సందర్భంగా విటోబర్ రావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను తెలుసుకుని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థుల ప్రదర్శనలు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు.బహుమతుల ప్రధానం: వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు హెచ్.ఎం. చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,. చంద్ర శేఖర్. నాయక్. వీరేష్.. రాజు.. పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు టీడీపీ కార్యకర్తలు. వరద రాజులు, నరసింహ శివ. వెంకటేశు..విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.




## అంబేద్కర్ రాజ్యాంగమే బహుజనుల రక్షణ కవచం అంటున్న బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవపుత్ర

అక్షర విజేత మంత్రాలయం
? జనవరి 26 భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం సందర్భంగామంత్రాలయం నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ నందు 77వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలనుబహుజన సమైక్య సమితి నియోజకవర్గ అధ్యక్షుడు దేవపుత్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ . డిప్రెస్డ్ క్లాస్‌లో పుట్టి అనేక అవమానాలు, రాజకీయ కుట్రలను ఎదుర్కొన్నప్పటికీ రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి సమానత్వం, హక్కులు, గౌరవం అందించారని తెలిపారు. ఎన్నికల్లో ఓడించేందుకు ప్రయత్నించినా, ప్రపంచమే అంబేద్కర్ అవసరాన్ని గుర్తించి ఆయన్నే రాజ్యాంగ రచయితగా అంగీకరించిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వీరోభరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాయక్, వీరేష్, రాజు,బిఎస్ఎస్ నాయకులు బోయ విజేయుడు, నరసింహులు,.మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గద్దం హుసేని తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**ప్రధానోపాధ్యాయుడు రామరాజు పడాల్.**

అక్షర విజేత ,చింతపల్లి :
మండల కేంద్రం లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ (సీ ఏ హెచ్) పాఠశాల లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సాగిన రామరాజు పడాల్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంయుక్తంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ జెండా పతాకా విష్కరణ చేసిన ఆయన గణతంత్ర విశిష్టతను వివరించారు. ఇదే క్రమంలో పాఠశాల సోషల్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మాట్లాడు తూ ప్రతి భారతీయు డు కుల మతాల కతీతంగా జరుపుకునే పండుగ గణతంత్ర దినోత్సవం అన్నారు. బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన రోజైన 1950 జనవరి 26 ను పురస్కరించుకుని గడచిన 77 ఏళ్లుగా ప్రతి ఏటా జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని వలన పౌర హక్కులు కల్పించ బడ్డాయన్నారు. హక్కులు పొందే ప్రతి ఒక్కరూ బాధ్యతలు కూడా నెరవేర్చాలని ఈ సందర్భంగా వక్తలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# యువకుని దారుణ హత్య::

**-త్వరతి గతిన ఛేదించిన పోలీసులు**





అక్షర విజేత పెందుర్తి::పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి కంపరపాలెం మేఘాద్రి గెడ్డ కు పోవు రహదారి ప్రక్కన తుప్పలు లో ఓ యువకుడు దారుణంగా హత్యకు గురయ్యాడు,మొహం పై దారుణంగా కొట్టి మొహం ఛిద్రం చేసారు,సమాచారం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మ్రుతుని వివరాలు సేకరించి నాయుడు తోటకు చెందిన ఇరవై అయిదు సంవత్సరాల గుంటూరు కళ్యాణ్ చక్రవర్తి గా గుర్తించారు,తమకు అందిన సమాచారం అలాగే సాంకేతిక పరిజ్ఞానం తొ మా సిబ్బంది త్వరితగతిన గంటన్నర సమయం లొనె నిందితులను గుర్తించడం జరిగిందని ఎసిపి పృధ్వీరాజ్ అన్నారు,అలాగె మ్రుతుడు మొహం పై ఉన్న గాయాలను బట్టి చూస్తే బీరు బాటిల్స్ తొ గాని లేదా చాకుతొ గాని గాయపరిచి ఉండొచ్చని అసలు ఏం జరిగింది అన్నది దర్యాప్తు లొ తెలుస్తుంది అని ఎసిపి అన్నారు,సంఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం మ్రుతదేహాన్ని పరిశీలించిన అనంతరం పంచనామాకై కేజిహెచ్ కు తరలించారు,పెందుర్తి సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న సాంకేతిక పరిజ్ఞానం తొ నేరం చేసిన నిందితులను చాకచక్యంగా త్వరగా పట్టుకుంటామని నేరం చేసెవాల్లు పోలీసులకు చిక్కక తప్పదని జైలుకు పోక తప్పదని హెచ్చరించారు.

## భూపతి రాజు విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



అక్షర విజేత దేవరపల్లి
దేవరపల్లి స్థానిక బిహెచ్ ఎస్సార్ అండ్ వీఎల్ఎం డిగ్రీ కళాశాల మరియు ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ఏవో డాక్టర్ ఆనంద్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురువేశారు ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ. దేశ భవిష్యత్తు నేటి పౌరుల చేతిలో ఉందని. ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగ హక్కులు. బాధ్యతలు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విక్రమ్ అధ్యాపకులు. అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయము నందు 77వ గణతంత్ర దినోత్సవం



అక్షర విజేత దేవరపల్లి
దేవరపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల పరిషత్ అధ్యక్షులు కె వి క దుర్గారావు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నాగార్జునారావు జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.వి సత్యనారాయణ. వైసిపి నాయకులు దుగ్గిన గంగాధర్ రావు. ఎంపీటీసీ పి రామలక్ష్మి. ఆఫీస్ సూపరెన్టెంట్ శాంతి.కార్యాలయ సిబ్బంది. నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిలకలడోన జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా77 గణతంత్ర దినోత్సవ వేడుకలు



అక్షర విజేత మంత్రాలయం:
మండల పరిధిలోని చిలకలడోన గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానా) నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎం. రాజశేఖర్. మరియు ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు.
జాతీయ జెండా ఆవిష్కరణ: కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం రాజశేఖర్. మాట్లాడుతూ.. విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎం రాజశేఖర్..శాంతి. జ్యోతి . వేమారెడ్డి. గ్రామ పంచాయతీ ప్రతినిధులు.. సర్పంచ్, హనుమప్ప.. ఎక్స్ సర్పంచ్ హనుమంతు.. విద్యా కమిటీ చైర్మన్ ముత్తన్న. ఆకుల ఆంజనేయ. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.



# వేద స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

అక్షర విజేత చిలకలూరిపేట చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని అసెంబ్లీ ఆవరణలో వందేమాతర గీతంతో ప్రారంభించి బాలల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు జాతీయ నాయకుల వేషధారణలో, ఉపన్యాసంలో అందరిని ఆకర్షించాయి .ఈ సందర్భంగా.పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీస్వరూప విద్యార్థులనుదేశించి నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని చెప్పడంలో ఆంతర్యము ఏమిటంటే విద్యార్థులు చిన్నతనంలోనే క్రమశిక్షణాహిత విద్యను క్రమశిక్షణ తో కూడిన జీవితము అలవాటు చేసుకుంటేనే దేశ పురోగతి సాధ్యమవుతుందని అప్పుడే భారత దేశము సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుంది అని తెలిపారు. పాఠశాల అకమిక్ డైరెక్టర్ సత్య దీప్తి నవంబర్ 14వ తేదీన నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకొంటాము . నెహ్రూ భారతదేశం యొక్క మొదటి ప్రధాని. భారతదేశ ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటే రాబోయే తరం పటిష్టంగా ఉండాలి . అందుకే దేశ భవిష్యత్తు బాల బాలికలపై ఉన్నదని భావించి వారికి విద్య అవకాశాలను కల్పించి ,వారి భవిష్యత్తు జీవితాన్ని పూలబాటగా మార్చాలని ఆలోచనతోనే తన పుట్టినరోజును బాలల దినోత్సవం గా నిర్వహించమని తెలిపారు . విద్యార్థినే విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసెఫ్ విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .దేశము యొక్క భవిష్యత్తు విద్యార్థుల చేతులలో ఉన్నదని ఆ విద్యార్థులకు సరైన మార్గదర్శకముతో వారిని నడిపిస్తే దేశ అభివృద్ధి సుసాధ్యము అవుతుంది అన్నారు .అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ మన మొదటి భారత





ప్రధాని నెహ్రూ పంచవర్ష ప్రణాళిక ఏర్పాటు చేసి వాటిలో భాగంగా విద్యార్థుల విద్యా వికాసానికి వ్యవసాయ అభివృద్ధికి, ప్రణాళికల ద్వారా సాధించి అభివృద్ధి బాటలోకి దేశాన్ని నడిపారు వారి ఆశయము. పిల్లల యొక్క అభివృద్ధి దేశభవిష్యత్తుకు గీటురాయి ,అదీ బాలలపై ఉన్నది అనే ఆయన ప్రగాఢ విశ్వాసం అందుకే ఆయనకి సుకుమారమైన గులాబీ పువ్వులు , సున్నిత మనసులైన చిన్న పిల్లల అన్న ఎనలేని మక్కువ, పిల్లలే దేశ అభివృద్ధికి మూల స్తంభాలు పునాది లేనిదే ఇల్లు నిలబడదు కదా !అలాగే



చిన్న పిల్లలు అన్ని రంగాలలో వారిని తీసుకొని వెళితే దేశ భవిష్యత్తు అత్యున్నత స్థాయికి ఎదుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డేనియల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ తదితర ఉపాధ్యాయ బృందము, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు



అక్షర విజేత గోపాలపట్నం:: గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని 91వ వార్డు తెదేపా అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు జై భీం సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గోపాలపట్నం లక్ష్మీ నగర్ లొ గల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ,ఈ సందర్భంగా సత్తిరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్ అని అలాగే ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించి సుస్థిరపరిపాలనకు కారణమయ్యాడని కొనియాడారు, కార్యక్రమంలో జై భీం సంక్షేమ సేవా సంఘం సభ్యులు బంగారు తులసీరాం, సంజీవరావు, క్రిష్ణ మూర్తి,నరవ అనూష,అలజంగి శ్రీను, కనక మహాలక్ష్మి,సువ్వాడ మురళి క్రిష్ణ, శ్రీనివాస్,వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎమ్మార్వో గా సునీల్ కుమార్

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రెవిన్యూ శాఖలో విశేష మైన సేవల నుంచి ప్రజాదరణ, ప్రజా ప్రతినిధుల మన్నన పొందిన తాడేపల్లిగూడెం తాసిల్దార్ ఎం సునీల్ కుమార్ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం లో కలెక్టర్ చదలవాడ నాగరాణి సునీల్ కుమార్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి పా ల్గొన్నారు. డివిజన స్థాయిలోనే ఉత్తమ ఎమ్మార్వో గా ప్రశంస పత్రాన్ని పొందిన సునీల్ కుమార్ ను కార్యాలయ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు. మరింతగా ప్రజా సేవలో నిమగ్నమై మరిన్ని అవార్డులు ప్రశంసా పత్రాలు పొందాలని వారు ఆకాంక్షించారు.



# ఆచూకీ తెలిస్తే చెప్పండి

అక్షర విజేత పెందుర్తి:: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇరవై సంవత్సరాల యువతి తప్పిపోయింది అని బుధవారం రాత్రి సుమారు 11:40 ని/కు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదని ఆమె తండ్రి సాగి తిరుబాబు పోలీసులకు పిర్యాదు చేశారు, పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు, కుటుంబ సభ్యులు,బంధువులు,గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు, పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ను ముమ్మరం చేశారు,ఈమె ఆచూకీ తెలిస్తే క్రింది పోన్ నెంబర్ కు తెలియజేయాలని స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

9440796039

9676797314

9985543514



## కూరగాయల దుకాణం పైకి దూసుకుపోయిన కారు.

## -ఒకరు మృతి, మరొకరి కి గాయాలు..







అక్షర విజేత,చింతపల్లి

మండలంలోని పెంటపాడు గ్రామ సమీపంలో కూర గాయల దుకాణం పైకి కారు దూసుకుపోవడంతో సంభ వించిన ప్రమాదంలో మాలి తెగకు సంబంధించిన ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితిని గమనించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన 108 కి సమాచారం ఇవ్వడంతో పాటు చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన లో తీవ్రంగా గాయపడిన మహిళలలో ఒకరు మృతి చెందగా, మరొకరు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్ ఐ వీరబాబు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉత్తమ అధికారిగా ఎస్ఐ సీతారాం



అక్షర విజేత మెంటాడ:

శాంతి, భద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజాసేవకు అంకితమై నందుకుగాను ఆంద్ర ఎస్సై సీతారాంను ఎంపిక చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా విజయనగరంలో కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఎస్పీ ఎ ఆర్ దామోదర్ ఆంద్ర ఎస్ఐ సీతారాములు ను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఆంధ్రలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రెండేళ్లలో మండల ప్రజలకు చేరువయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని కృషి చేసారు. అంతటితో ఆక్కుండా పేద ప్రజలకు గిరిజనులకు, దళితులకు బలహీన వర్గాలకు అపన్న హస్తం అందించారు. అందులో భాగంగా పేదలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు, బట్టలు అందజేశారు. యువతను వెన్ను తట్టి క్రీడల వైపు మళ్ళించారు వారికి వాలీబాల్, క్రికెట్ కిట్లను అందజేయడమే కాకుండా ఎప్పటికప్పుడు అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టారు.

# 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుక

## మంత్రాలయం దళిత యువకుల సమక్షంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మంత్రాలయం ఎస్సై . మల్లికార్జున

అక్షర విజేత మంత్రాలయం:

కర్నూలు జిల్లా మంత్రాలయం మండల కేంద్రం లో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి విగ్రహం దగ్గర దళిత ఎస్సీ యువకుల సమక్షంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భం పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ మల్లికార్జున పాల్గొని ముందుగా మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి పూలమాలవేసి అనంతరం భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం భారతదేశ ప్రియాంబుల్ ను( విషయ సూచిక )అందరూ కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక యుగంలో యువకులు భారతదేశ చట్టాలపై అవగాహన కలిగి స్వేచ్ఛ, సమానత్వము, ఐక్యత, సౌభ్రాతృత్వం, భావాలు కలిగి ఉండాలని అదేవిధంగా నేటి యువకులే



రేపటి నాయకులు కాబట్టి ముందుగా యువకులు భారతదేశ అత్యున్నత చట్టంలో పొందుపరిచిన హక్కులను క్షుణ్ణంగా అర్థం చేసుకొని వాటికి అనుగుణంగా జీవనాన్ని కొనసాగించాలని



యువకులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత యువకులు బాబులు, పెద్దమారప్ప, అయ్యప్ప, కెవిపిఎస్ అనిల్, సూగూరు అంజి,ఫ్రాంచెస్, రాజశేఖర్, తిమోతి, శివ, ఆనందు, మోహన్ కుమారు,విజయ్, దిలీప్, సునీల్ కుమార్, ప్రవీణ్, ఏసు, దివాకర్, కేశవ, విజయ్, జెర్మియా, మేషక్, పవన్, చిన్న, దేవదానం, రాజేష్, సిసింద్రీ, దినేష్, శాలెం రాజు, ఆకాష్, తదితర యువకులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్‌కు పి శ్రీహరి బాబు ఉత్తమ ప్రశంసా పత్రం

చిలకలూరిపేట అక్షర విజేత

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా ఆయన ఉత్తమ ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉన్నారు.మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన ప్రతిభకు గాను కమిషనర్‌కు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా శ్రీహరి బాబు మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది మున్సిపల్ సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు



# దళిత పేటలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

## -డిప్యూటీ ఎంపీడీవో రాజారావు

అక్షర విజేత . దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి దళితవాడలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని. డిప్యూటీ ఎంపీడీవో దేవరపల్లి గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రాజారావు అన్నారు. స్థానికులు సమస్యలను అధికారులకు వివరించారు. అయన సానుకూలంగా స్పందించి త్వరలో డ్రైనేజీ క్లినింగ్, స్మశాన వాటిక క్లినింగ్, వాటర్ ట్యాంక్ వద్ద క్లినింగ్ చేపిస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో దున్న సుమన్ బాబు, పల్లికొండ సునీల్, ముప్పిడి భాస్కర్, పుల్లూరి సత్యానంద్, రాపాక అబ్బులు, మల్లిపూడి శాంతారావు, రాపాక మత్తయ్య,గాలింకి మహేష్,కొడమంచిలి శ్రీనివాసరావు, సిర్రా రమణ మూర్తి, రాపాక వెంకటరత్నం, పాల్గొన్నారు.

# యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

యడ్లపాడు అక్షర విజేత

:పోలీస్ స్టేషన్ ఆవరణలో గణతంత్ర వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ ఐ టి. శివరామకృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దేశ రక్షణలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఏఎస్ఐలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా నేషనల్ యాంటీ కరప్షన్ విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ మహిళా అధ్యక్షురాలు రోజా షేక్. బడేసా నాయుడు. జయ ప్రకాష్ రావు

అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు రివర్స్ కాలనీ లోని శ్రీరామ విద్యానికేతన్ నందు నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రాజేష్ శుక్ల ఆదేశాల మేరకు, జాతీయ మహిళా అధ్యక్షురాలు రోజా షేక్ రాష్ట్ర అధ్యక్షుడు బడేసా నాయుడు, మరియు రాష్ట్ర ఇంచార్జ్ టి జయ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి కోర్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మహిళా అధ్యక్షురాలు రోజా షేక్ మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అవినీతిని పారద్రోలాలంటే యువతలో మార్పు రావాలని యాంటీ కరప్షన్ సంస్థ ద్వారా విద్యావంతులకు యువతకు ఐడి కార్డులు ఇస్తున్నామని వారు తెలిపారు. తద్వారా యువత ఎవరైతే లంచాలు తీసుకుంటూ పేద ప్రజలను ఇబ్బంది పెడతారో అటువంటివారిని పట్టించి వారిని శిక్షించే విధంగా యువత ప్రముఖ పాత్ర పోషించాలని ఆమె ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షుడు బడేసా నాయుడు



మాట్లాడుతూ నీతి అయోగ్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా ఈ యాంటీ కరప్షన్ గుర్తించబడిందని ఈ ఐడి కార్డులు తీసుకుని యువత మరియు విద్యావంతులు అవినీతిని అంతమొందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల కమిటీలు ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ జయప్రకాశరావు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజమే మన లక్ష్యమని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ అవినీతి ఉన్నా ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అవినీతిని రూపుమాపడానికి తమ యాంటీ కరప్షన్ ఐడి కార్డులు తీసుకుని ప్రతి



ఒక్కరు తమ వంతుగా లంచగొండితనాన్ని రూపుమాపడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. అలాగే మధ్యాహ్నం భోజనాలు కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తాహేర్ హుస్సేన్, మల్లికార్జున రావు,సుబ్బారెడ్డి నంద్యాల,ఆంజనేయులు డోన్,ప్రసన్నకుమార్, రిటైర్డ్ ఎమ్మార్వో వర్మ, సుదర్శన్ రెడ్డి,ఛాయా విటోబా,షఫీ వీరేష్, చంద్రశేఖర్, సంతోష్, జిలాన్ గుంతకల్, మద్దిలేటి కోడుమూరు, రవీంద్ర రెడ్డి, తిరుమల నాయుడు, ధర్మగున,రిటైర్డ్ మిలిటరీ నర్సుద్దీన్, శివకుమార్ రెడ్డి, చరణ్ తేజ, అయ్యప్ప తదితరులతోపాటు ఇంకా 30 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయం నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు



పల్నాడు జిల్లా అక్షర విజేత

77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో

జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్.జాతీయ పతాకావిష్కరణ చేసి సిబ్బందికి గణతంత్ర శు



భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

జనవరి 26 న భారతదేశ వ్యాప్తంగా 77 వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన అనంతరం భారతదేశంలో పరిపాలన కొరకు అత్యంత ఆవశ్యకత కలిగిన తన సొంత రాజ్యాంగం అమలు చేయాలని నిర్ణయించుకుని, రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ రూపొందించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి దేశం ప్రజాతంత్ర పరిపాలన కలిగిన సంపూర్ణ గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందన్నారు

అనంతరం పోలీసు అధికారులకు మరియు





సిబ్బందికి ఎస్పీ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో అదనపు ఎస్పి( అడ్మిన్) జె వి సంతోష్ ఏఆర్ అదనపు ఎస్పి వి. సత్తి రాజు ఏ.ఆర్ డీఎస్పీ గాంధీ రెడ్డి , ఆర్ ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రాజ్యాంగం ద్వారానే స్వేచ్ఛ సమానత్వం..

**త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవం.**

**ఎం పి డి ఓ. సీతామహాలక్ష్మీ.**

అక్షర విజేత చింతపల్లి :

ఎందరో త్యాగధనుల ఫలితంగా 1950 జనవరి 26న లభించిన గణతంత్ర దినోత్సవాన్ని నాటినుండి ప్రతి ఏటా జనవరి 26 ఘనంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ పర్వదినమని స్థానిక ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ ఆవరణలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీటీసీలు దాసరి ధార లక్ష్మీ, చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, కూటమి నాయకులు, ఆనందరావు, నాగభూషణం, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్ జి బోడం నాయుడు, పీసా మండలాధ్యక్షుడు దూరి రామకృష్ణ ల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలు మనకు లభించాయని, వీటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 ఏళ్లు పూర్తి కావస్తుందన్నారు., రాజ్యాంగం వలననే మన దేశాన్ని మనం పరి పాలించుకుంటూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలను ఆమె కొనియాడారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించడంతోపాటు ఎందరో మహనీయులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ ఫలాలకు ఏమిచ్చినా రుణం



తీర్చుకోలేమన్నారు. విద్య ద్వారా ప్రతి ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరుకుని ఉన్నతమైన జీవితం గడపడం ద్వారానే ఆ మహనీయులకు నిజమైన నివాళి అర్పించాలని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం లో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసి స్వాతంత్రం తెచ్చారని, వారి త్యాగాల వల్లే నేడు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా మనం అందరూ కలసికట్టుగా దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి మున్సిపల్ కార్పొరేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. శ్రీవారు నిలయమైన తిరుపతికి రోజు కు 50 నుండి 60 వేల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన సేవలు అందించడం మన కర్తవ్యం అన్నారు. నగరాన్ని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా భక్తులు చెత్త వేస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం ఒక సవాల్ అన్నారు. అయినా ఎంతో చక్కగా పని చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా తిరుపతి నగర ప్రాశస్త్యం దశదిశలా చాటేలా అందరూ పని చేయాలని తెలిపారు. ఉద్యోగులు ఒకరినొకరు సమన్వయం చేసుకుని చక్కగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదాదేవి, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.లు, ఏసీపీ, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన బాలసదనం విద్యార్థినిలు.

**గణతంత్ర వేడుకలలో ఐ సి డి ఎస్ స్టాల్ కు ద్వితీయ బహుమతి-ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి.**



అక్షర విజేత,చింతపల్లి :

అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు లో చింతపల్లి ఐ సీ డీ ఎస్ ఏర్పాటు చేసిన స్టాల్ కు, తమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న బాలసదనం ఆశ్రమ వసతి గృహ విద్యార్థినీ లు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ద్వితీయ బహుమతికి ఎంపిక కావడం సంతోషకరమని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. ఈ మేరకు 77 వ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించు కొని జిల్లా కేంద్ర మైన పాడేరు లో జరిగిన వేడుకలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భం గా తమ శాఖ తరపున పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ క్రమంలో తమ శాఖ కు ద్వితీయ బహుమతి లభించడంతో పాటు. ఈ బహుమతి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతి పొందడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా ఈ వేడుకలలో నృత్య విభాగంలో ఉత్తమ నైపుణ్యత కనబరిచినందుకు గాను తమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న స్థానిక బాలసదనం ఆశ్రమ వసతి గృహ బాలికలకు ద్వితీయ బహుమతి లభించడం హర్షనీయ మన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



చిలకలూరిపేట అక్షర విజేత

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ.. దళిత, అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న శామ్యూల్ జవహర్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎస్సీ కమిషన్ చైర్మన్గా బాధితులకు న్యాయం అందించడంలో ఆయనచేస్తున్నకృషిఅభినందనీయమని కొనియాడారు.

# పేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అర్బన్ సీఐ రమేష్**



చిలకలూరిపేట అక్షర విజేత

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని, స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు.

అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ, దేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వేడుకల అనంతరం అక్కడకు వచ్చిన చిన్నారులకు ఆయన స్వయంగా చాక్లెట్లు పంపిణీ చేసి వారితో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ చెన్నకేశవులు, ఎస్ఐ హాజరత్తయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చింతపల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



అక్షర విజేత చింతపల్లి :

మండల కేంద్రమైన చింతపల్లి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ మేరకు 77 వ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం ఈ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భం గా స్థానిక తహసీల్దార్ కార్యా లయం లో తహసిల్దార్ కే శంకర రావు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన దేశానికి ఒక ముఖ్యమైన రోజనీ. ఈ రోజున మనం మన రాజ్యాంగాన్ని, దాని విలువ లను గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు.అలాగే మన రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను అందించిందని, ఈ విలువల ను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని, ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేకాకర్షణగా నిలచిన పోలీస్ బలగాల కవాతు.ప్రశంచించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ











పల్నాడు జిల్లా అక్షర విజేత

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పోలీసు పరెడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని,పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ , మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లు కలసి పల్నాడు జిల్లా డి ఎ ఆర్ మరియు హోంగార్డు మరియు అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాదినేని కృష్ణ సారథ్యంలో నిర్వహించిన పోలీస్ బలగాల కవాతును వీక్షించి,తదుపరి కవాతులో పాల్గొన్న బలగాలను ప్రత్యేక వాహనం ద్వారా పరిశీలించారు. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,గుండెల నిండా దేశభక్తి నింపుకుని,సగర్వంగా తలలు పైకెత్తి భరతమాత గొప్పదనాన్ని చాటిచెప్పుతూ,ప్రజల స్వేచ్ఛ మరియు స్వతంత్ర్యాలను పరిరక్షించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపే విధంగా సాగిన పోలీస్, ఎన్సిసి మరియు స్కౌట్స్ బలగాల కవాతు చూపరులను ఆకట్టుకుంది.గణతంత్ర వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలచిన పోలీస్ బలగాల కవాతును మెచ్చుకున కవాతు పర్యవేక్షకుడు ఏఆర్ ఇన్స్పెక్టర్ సాదినేని కృష్ణ ని, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లు ప్రత్యేకంగా అభినందించి, కవాతులో పాల్గొన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసినారు.తదనంతరం జిల్లా కలెక్టర్ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ళ నుండి భారత దేశం స్వాతంత్ర్యం పొంది గణతంత్ర రాజ్యంగా అవతరించడానికి కృషి చేసిన నాటి వీరుల త్యాగాల గురించి,వారి ఆశయాల గురించి వివరించి,వారి ఆశయాల నెరవేర్పునకై మన కర్తవ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు జాగిలాల ప్రదర్శన అబ్బుర పరిచింది. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అహ్లాదపరిచాయి. తదనంతరం ఆయా ప్రభుత్వ శాఖల వారు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను తిలకించిన అనంతరం,ఆయా శాఖలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి ప్రశంసాపత్రాలు అందజేసినారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీలు జె వి.సంతోష్ , వి సత్తిరాజు ఇతర పోలీస్ అధికారులు,ప్రభుత్వ అధికారులు,సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# యువకుని దారుణ హత్య::
# వేగవంతమైన పోలీసుల దర్యాప్తు

అక్షరవిజేత పెందుర్తి::గ్రేటర్ విశాఖ పెందుర్తి స్టేషన్ పరిధిలో మేఘాద్రిగెడ్డ దరి యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు, స్థానికుల పిర్యాదు మేరకు క్లూస్ టీం,పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు,ఎసిపి పృధ్వీరాజ్ మాట్లాడుతూ వేగవంతమైన దర్యాప్తులో మృతుడు నాయుడు తోటకు చెందిన గుంటూరు కళ్యాణ్ చక్రవర్తి గా గుర్తించామన్నారు, వేగవంతమైన దర్యాప్తులో నిందుతులను పట్టుకుంటామని, సమాచారం అందిన గంటన్నర సమయం లొపె పెందుర్తి స్టేషన్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బందితొ కలిసి కేసును చేదించామన్నారు,పూర్తి వివరాలు విలేకరుల సమావేశం పెట్టి తెలియజేస్తామన్నారు.



# యువత అంకితభావం కలిగి ఉండాలి
## -విశ్రాంత సైనికుడు డోఫే

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: క్రమశిక్షణ, దేశభక్తి, లక్ష్యసాధన లో అంకితభావం ఉంటే నీటి యువత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పూణే చెందిన వైమానిక దళ విశ్రాంత సైనికుడు సార్జంట్ జయంత్ డో ఫె పేర్కొన్నారు. నియోజవర్గంలోని పెంటపాడు మండలం అలంపురం టిబిఆర్ సైనిక్ స్కూల్లో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అడ్వెంచర్ ఐకాన్ గా, సామాజిక మార్పుకు కృషి చేస్తున్న సామాజిక సేవకుడిగా, గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించిన వ్యక్తిగా విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సైనిక జీవితం సాహస యాత్రలు ప్రపంచ రికార్డులు వెనక ఉన్న ఘట్టసాధ్యమైన ప్రియానాన్ని విద్యార్థులతో పంచుకుంటే ప్రతి విద్యార్థి దేశం గర్వపడేలాగా తయారవ్వాలని ఆకాంక్షించారు. టిబిఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ భోగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వీర జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పద్మావతి, సీఈవో రవికిరణ్ పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
## సీఎం పిడిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంగళగిరి–అక్షరవిజేత

మంగళగిరి, దీక్ష మంగళగిరిలోని గౌతమ బుద్ధ రోడ్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం పిడిఎఫ్ ఆధ్వర్యంలో రండి... రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.... అనే నినాదంతో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సీఎం డిపిఎఫ్ జాతీయ మహిళా అధ్యక్షురాలు నూతక్కి కృష్ణ రేఖ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ చైర్మన్ కారుమంచి రామారావు అధ్యక్షత వహించగా పలువురు నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం సంక్షోభంలోకి వెళ్లిందని, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అక్రమ పాలన కొనసాగిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై స్పందించి రాజ్యాంగంలో ఉన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం, లౌకికవాదాలను కాపాడి ప్రజాస్వామ్య వ్యవస్థను సక్రమంగా అమలు పరచాలని దళిత, గిరిజన ,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, క్రైస్తవ, ముస్లింలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలని కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు పరచాలని, వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా నేటి నుంచి ఇంటింటికి రాజ్యాంగం అనే నినాదంతో సీఎం పిడిఎఫ్ ముందుకెళుతుందని కృష్ణ రేఖ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ యూసఫ్ ,బాబావలి , రాష్ట్ర బీసీ మహిళ నాయకురాలు బి శ్రీదేవి, జనచైతన్య ప్రచార కమిటీ అధ్యక్షులు మాచర్ల ఏసోబు, సీనియర్ దళిత నాయకులు ఈపూరి ఆదాం,దేవసహాయం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.




# 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నాం

.వేడుకల అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సామాజిక పెన్షన్లకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి 63 లక్షల మందికిపైగా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. 'దీపం' పథకం ద్వారా పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు. నీటి భద్రతను ప్రధాన విధానంగా తీసుకుని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం 'పొలం పిలుస్తోంది', 'రైతన్న మీ కోసం' వంటి కార్యక్రమాల ద్వారా నేరుగా మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు.రవాణా రంగంలో రోడ్డు, రైల్వే, జల రవాణాకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పూడ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు విశాఖను ఎకనామిక్ జోన్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీల అమలుతో వినియోగదారులపై భారం తగ్గించామని వివరించారు.ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, ప్లగ్ అండ్ ప్లే విధానం, టూరిజం పాలసీ 202429 అమలు, స్వచ్ఛ ఆంధ్ర సేఫ్ ఆంధ్ర కార్యక్రమాలు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ టెక్నాలజీపై దృష్టి వంటి అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. 2047 'స్వర్ణ ఆంధ్ర' విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.మొత్తంగా అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్రానికి కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టుగా, అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా నిలిచాయి

# కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దాం?

అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం (ఆజుఆజ) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు.తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జె బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు

# గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనం

పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి.ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసంతృప్తి ఉంది:

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొన్నాయని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీకి తమ నిర్ణయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీని సంప్రదించామని, ఆ పార్టీ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని ఆయన అన్నారు. తాము మాత్రం పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు.సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డపై ఉందని కోదండరాం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బందీ కానివ్వబోమని ఉద్ఘాటించారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనని ఆయన వెల్లడించారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసినప్పుడు లేని భయం, విచారణ సమయంలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.అమరవీరుల త్యాగంతో సాధించిన తెలంగాణలో ప్రజలు పదేళ్లు అధికారమిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని దుయ్యబట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ నిరంకుశ పాలన అంతం కావాలని, ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఒక ప్రయత్నం జరగాలని, ప్రభుత్వంలో తమకు భాగస్వామ్యం ఉండాలని కోరుకున్నామని ఆయన అన్నారు. ఈ కారణాల వల్లే తామంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు పలికామని కోదండరాం తెలిపారు.